అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష లక్ష్యం

- ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలి పోకూడదు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- సంక్షేమ పథకాలు మరింత చేరువ చేసే కార్యక్రమమిది : ఎమ్మెల్యే బొల్లా
- ధ్రువీకరణ పత్రాలు, రేషన్‌కార్డులు అందజేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదని జగనన్న సురక్ష వంటి బృహత్తర కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణంలోని 24,26 వార్డుల సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శనివారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గతనెల జూన్ 24 నుంచే వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించే కార్యక్రమం చేపట్టారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, చెంబేటి భారతి, కోఆప్షన్ సభ్యులు బక్షు మేస్త్రి, పోలిశెట్టి మస్తాన్‌రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి వసంతబాబు, తహసీల్దార్ జి సుజాత, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు, డీఈఈ తోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ (నూజెండ్ల): అర్హులైన ప్రతి ఒక్కరికీ నూరు శాతం సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. జగనన్న సురక్ష గ్రామసభల ప్రారంభం సందర్భంగా వినుకొండ రూరల్ మండలం నరగాయపాలెం, వినుకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష సభల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గ్రామ సచివాలయాల ద్వారా అందించే 11 రకాల ఉచిత ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ వెంకట రామిరెడ్డి, జెడ్పీటీసీ విజయలక్ష్మి రాజా, సర్పంచ్ వజ్రాల నాగిరెడ్డి, ఎంపీటీసీ మాలపాటి కోటిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీరాములు, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంఈవో జఫ్రుల్లా, ఎంపీడీవో మంగాపురనాథ్, వ్యవసాయాధికారి అంజిరెడ్డి,



సాయినగర్‌లో లబ్ధిదారురాలికి రేషన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

సొసైటీ చైర్మన్ అనుమోలు నాసరరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, మాజీ ఎంపీపీ ములకా రామ తులసిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకయ్యలతో పాటు అన్ని శాఖ అధికారులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కనమర్లపూడిలో జగనన్న సురక్ష కార్యక్రమం

శావల్యాపురం: మండలంలోని కనమర్లపూడి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎల్‌డీవో ఎం.వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కోఆర్డినేటరు బోడెపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ తన్నీరు భారతి, ఎంపీటీసీ సభ్యులు మరియమ్మ, ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, డిప్యూటీ తహసీల్దారు వేముల వెంకట నాగరాజు, ఆర్‌ఐ చంద్రబాబు, ఏవో రామినేని రామారావు, ఏంఈఓ పుసులూరి లలితాకుమారి, కార్యదర్శి దారివేముల రవీంద్ర, వీఆర్వో ఉప్పుటూరి మంగయ్య, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సత్వరమే సమస్యల పరిష్కారం

యడ్లపాడు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల



నరగాయపాలెంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెన

పరిధిలోని కారుచోల గ్రామంలో శనివారం అధికారులు ప్రారంభించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కొనసాగింపుగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని ఉర్దు పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. తహసీల్దార్ ఎస్.నాగ మల్లేశ్వరరావు, ఎంపీడీవో వై.హనుమారెడ్డి, ఏవో సాయి శ్రీనివాస్, కార్యదర్శి పచ్చికర్ల అంకయ్య, సీడీపీవో జి.శాంతకుమారి, ఏపీఎం జీవన్ సర్పంచ్ జాజుల నారాయణమ్మ, చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మానుకొండ వీరారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాచమంటి చింతారావు, పిడతల దయాసాగర్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు జగనన్న న్యాయం చేశారు

రొంపిచర్ల: రాష్ట్రంలో పేద ప్రజలకు సరైన న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలో అలవాల, అచ్చయ్యపాలెం గ్రామాలలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులకు నూటికి నూరు శాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వట్టికుంట ఆంజనేయులు, మండల కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు గానుగపంట ఉత్తమ్ రెడి గ్రామ సర్పంచ్‌లు షేక్ మహాబీ, వీరరాఘవయ్య, గొట్టం సుబ్బాయమ్మ, గడ్డం వెంకట్రావు, గాడిపర్తి సీతయ్య, పమ్మి కోటిరెడ్డి, రమణ, పి.సుబ్బారెడ్డి, షేక్ సైదా, తహసీల్దార్ జి.అంకారావు, ఎండిఓ కె.మ్యాథ్యూబాబు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

నాదెండ్లలో....

నాదెండ్ల: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే జగనన్న సురక్ష పథకం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చారని ఎంపీపీ తలతోటి రాణి చెప్పారు. సంకురాత్రిపాడు గ్రామంలో శనివారం మండలంలో తొలిసారిగా జగనన్న సురక్ష పథకాన్ని అధికారులు, నాయకులు ప్రారంభించారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, మండల ప్రత్యేకాధికారి బీజే బెన్ని, తహసీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్, మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్, నాయకులు హాజరయ్యారు. సర్పంచ్ జెట్టి నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బెన్ని మాట్లాడుతూ, గ్రామంలో 1267 ఇళ్లకు గాను సుమారు వెయ్యి ఇళ్ల సర్వే పూర్తయిందని, ఇందులో 507 మంది లబ్ధిదారులకు ధృవపత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం చేయనటువంటి 11 రకాల ధ్రువపత్రాలు లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదన్నారు. జగనన్న సుపరిపాలనకు ఇది నిదర్శనమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పత్తి సీతామహాలక్ష్మి, ఉపసర్పంచ్ గంటా వెంకటేశ్వరరెడ్డి, జెఎస్‌సి కన్వీనర్ రవికుమార్, డీటీ అనురాధ, ఆర్‌ఐ రమీజా, నాయకులు జెట్టి బొల్లయ్య, శివమాణిక్యాలు, టీజే రత్తయ్య, మాజీ ఎంపీటీసీ కొసన శివయ్య, కట్టెబోయిన వీరాస్వామి, గారపాటి కుమార్, పత్తి వెంకట్, సురేంద్ర, లూర్దురెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు



నరసరావుపేట: అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ లబ్ధి అందజేయడమే లక్ష్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో జగనన్న సురక్ష పథకం శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. తొమ్మిదోవార్డు సచివాలయంకు సంబంధించి మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాదు, నియోజకవర్గ రాజకీయ పరిశీల కులు ఆతుకూరి ఆంజనేయులు పాల్గొని లబ్ధిదార్లకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రామ్మోహన్, ఎం.ఇ డి.శ్రీనివాసరావు, రెవెన్యూ ఆఫీసర్ జబ్బార్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

బృహత్తర కార్యక్రమం



కొచ్చర్లలో మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఈపూరు: జగనన్న సురక్ష కార్యక్రమం బృహత్తరమైనదని జెడ్పీటీసీ తుర్లపాటి చౌడయ్య అన్నారు. మండలంలోని కొండ్రముట్ల, కొచ్చర్ల గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులతో కలిసి రెండు టీంలుగా ఏర్పడి కొండ్రముట్లలో తహసీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్, ఈవోపీఆర్‌డీ జి.వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ పద్మలత, అలాగే కొచ్చర్లలో ఎంపీడీవో రంగనాయకులు, ఏఎస్‌వో నాగ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ రవిలు టీంలుగా ఏర్పడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ చౌడయ్య మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరికీ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలన్నది ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రధాన ఉద్దేశమని, ఇందులో భాగంగానే పలు రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అధికారులు అందజేశారని, ఇలాంటి కార్యక్రమం గతంలో ఏ ప్రభుత్వం చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వరలక్ష్మి, కొచ్చర్ల సర్పంచ్ దేవరాజ్, కొండ్రముట్ల సర్పంచ్ ఉయ్యాల కోటమ్మ, గోలి వెంకటేశ్వర్లు, గోలి ఏడుకొండలు, జాగర్లమూడి సుబ్బారావు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కార్డియాలజిస్టు డాక్టర్ శబరి గిరీష్‌కు అవార్డు



నరసరావుపేట: స్థానిక డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాల్టీ వైద్యశాలలో గుండె వ్యాధులకు వైద్యం అందజేసే కార్డియాలజిస్టు డాక్టర్ కోటా శబరి గిరీష్ ప్రతిష్టాత్మకమైన షైనింగ్ స్టార్ ఇండియా అవార్డు దక్కించుకున్నారు. హైదరాబాదులోని నేషనల్ ఇంటర్వెన్షనల్ కౌన్సిల్ (ఎన్‌ఐసీ) ఆఫ్ సీఎస్‌ఐ (కార్డియాక్ సొసైటీ ఆఫ్ ఇండియా) చైర్మన్ చేతుల మీదుగా శనివారం అవార్డును స్వీకరించారని అంజిరెడ్డి హాస్పిటల్ ఎం.డి డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. కార్డియాలజీ విభాగంలో క్యాథ్‌ల్యాబ్‌లో గుండెకు సంబంధించిన స్టంట్‌లు, ఇతర అధునాతన క్యాథ్‌ల్యాబ్ ప్రొసీజర్స్ నిర్వహిస్తున్నటు వంటి 40 మంది ప్రముఖ గుండె వైద్య నిపుణులను దేశం మొత్తం మీద అవార్డులకు ఎంపిక చేశారన్నారు. అందులో మన రాష్ట్రం నుంచి ఈ అవార్డు పొందిన ముగ్గురు గుండె వైద్య నిపుణులలో కార్డియాలజిస్ట్ డాక్టర్ కోటా శబరి గిరీష్ ఒకరు కావటం సంతోషంగా ఉందన్నారు. అతి తక్కువ ఖర్చుతో ఎంతో క్లిష్టమైనటువంటి అన్నీ రకాల గుండె జబ్బులకు తన విశేష అనుభవంతో సేవలందిస్తున్నటువంటి డాక్టర్ శబరి గిరీష్ జిల్లా ప్రజలు, హాస్పటల్ యాజమాన్యం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సురక్షతో మెరుగైన సేవలు

నాదెండ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు మెరుగైన సేవలు లభిస్తున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. మండలంలోని అప్పాపురం గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, పార్టీ నాయకులు విడదల గోపీ, మార్కెట్ యార్డు చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, నాదెండ్ల, గణపవరం సొసైటీ చైర్మన్లు మంగు ఏడుకొండలు, కురుకుంట్ల వెంకటరెడ్డి, జగనన్న సురక్ష కన్వీనర్ అల్లడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.